అడవులతోనే మానవ మనుగడ

- వనాలు, వన్య ప్రాణులను సంరక్షించాలి
- ప్రపంచ అటవీ దినోత్సవంలో అధికారులు
- విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు

జన్నారం : అడవులపై అవగాహన కల్పిస్తున్న రేంజ్ ఆఫీసర్ హఫీసొద్దీన్

జైపూర్ :శివ్వారంలో విద్యార్థులకు మొసళ్ల కేంద్రాన్ని చూపిస్తున్న అటవీ అధికారులు

జన్నారం, మార్చి 21 : అడవులతోనే మానవ మనుగడ సాధ్యమవుతున్నదని అటవీ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా జన్నారం, ఇందన్‌పెల్లి రేంజ్ ఆఫీసర్లు లక్ష్మీనారాయణ, హఫిసొద్దీన్ ఆధ్వర్యంలో అడవుల ప్రాముఖ్యతపై విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను నిర్వహించడంతో పాటుగా శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించి అడవుల్లోని చెత్తను తొలగించారు. అడవుల సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రత్యక్షంగా తెలిపారు. అంతకుముందు విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెండు ఫారెస్ట్ రేంజ్‌ల అటవీశాఖ సిబ్బంది, బేస్‌క్యాంప్ సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

క్వారీలో 'క్లీన్ అండ్ గ్రీన్'..

హాజీపూర్, మార్చి 21 : అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని క్వారీ ప్రాంతంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని అటవీశాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ అధికారి హతవుల్లా మాట్లాడుతూ క్వారీ ప్రాంతానికి వచ్చే పర్యాటకులు ప్లాస్టిక్ కవర్లు, సీసాలు, ఇతర వస్తువులు తీసుకురావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ అహ్మద్, విజయ్, బీట్ ఆఫీసర్లు ఉషారాణి, తిరుపతి, సంతోష్, రత్న సింధు, శ్రీను, కవిత, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్‌లో..

చెన్నూర్ రూరల్, మార్చి 21: చెన్నూర్ మండలంలోని కిష్టంపేట అర్బన్ పార్క్‌లో చెన్నూర్‌లోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు అడవుల సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎండీవో రమేశ్, చెన్నూర్ ఎఫ్ ఆర్వో శివకుమార్, ఎఫ్ఎస్‌వో జావీద్, ఎఫ్‌బీవో రాజేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

కోటపల్లిలో..

కోటపల్లి, మార్చి 21 : అటవీ సంరక్షణపై కోటపల్లి రేంజర్ రవి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ తీశారు.అడవులతో ప్రయోజనాలు, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. అడవుల్లోని ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. కోటపల్లి ఆశ్రమ పాఠశాలలో వ్యాస రచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ లావణ్య, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం లావణ్య, వార్డెన్ సుమలత, ఎఫ్ఎస్వో రాములు, రాందాస్, ఎఫ్‌బీవోలు సాగర్, సత్యనారాయణ, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

శివ్వారంలో..

జైపూర్, మార్చి 21: మండలంలోని శివ్వారం మొసళ్లకేంద్రం వద్ద అటవీ అధికారులు అంతర్జాతీయ అటవీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. చెన్నూర్‌లోని ఓ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇక్కడకు రాగా మొసళ్ల కేంద్రం యొక్క ప్రాముఖ్యతను అధికారులు వివరించారు. ఈ ప్రాంతాన్ని విద్యార్థులకు చూపించి అనంతరం మొసళ్ల కేంద్రం యొక్క ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ అటవీ డివిజన్ అధికారులు రమేశ్, శివకుమార్, ఎఫ్ఎస్వో బాలకృష్ణ, శ్రీకాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్ : క్వారీ అటవీ ప్రాంతంలో చెత్తను సేకరించిన అధికారులు

చెన్నూర్‌రూరల్ : అడవుల సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న ఎఫ్ఆర్వో శివ కుమార్

కోటపల్లి : విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న రేంజర్ రవి

ఇసుక లారీ పట్టివేత

ఇసుక లారీ వద్ద నిందితులతో పోలీసులు

హాజీపూర్, మార్చి 21 : ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని గురువారం తెల్లవారు జామున పట్టుకున్నట్లు హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేశ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల గోదావరి నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా లారీని పట్టుకొని డ్రైవర్ పడాల సాయి కుమార్, క్లీనర్ ఎమ్మాజీ ప్రసాద్‌ను విచారించారు. జగిత్యాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. అనుమతి పత్రాలు లేనందున లారీ డ్రైవర్, క్లీనర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

వేంపల్లిలోని గోదావరి నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. డ్రైవర్ అంజిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుడుంబా విక్రేతపై కేసు

పట్టుబడ్డ నిందితుడితో పోలీసులు

మందమర్రి, మార్చి 21: మందమర్రి పట్టణంలోని దొరలబంగ్లా ఏరియాలో గుడుంబా విక్రయిస్తున్న మనుపాటి సంపత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ముందస్తు సమాచారం మేరకు దొరలబంగ్లా ఏరియాలో తనిఖీలు నిర్వహించగా గుడుంబా విక్రయిస్తూ సంపత్ పట్టుబడ్డాడు. అతని వద్ద ఆరు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. నెన్నెల మండలానికి చెందిన వ్యక్తి వద్ద గుడుంబాను కొని ఇక్కడ విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. ఈ మేరకు సంపత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఐకేపీ ద్వారా రబీలో ధాన్యం కొనుగోలు చేయాలి

- మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక ప్రగతి సాధించాలి
- డీఆర్డీవో కిషన్

మాట్లాడుతున్న జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కిషన్

దండేపల్లి, మార్చి 21: యాసంగి ధాన్యాన్ని ఐకేపీ సంఘాల ద్వారా కొనుగోలు చేసి మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని డీఆర్డీవో కిషన్ సూచించారు. దండేపల్లిలోని ఐకేపీ కార్యాలయంలో గురువారం వీవోఏలు, గ్రామైక్య సంఘాలకు అవగాహన కల్పించారు. ధాన్యం కొనుగోళ్లతో పాటు పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ కుట్టే బాధ్యత ప్రభుత్వం సంఘాలకు అప్పగించిందన్నారు. వీటిని గ్రామైక్య సంఘాలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక సాధికారత సాధించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేలా సభ్యులు కృషి చేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన స్వీప్ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి, డీపీఎం వేణుగోపాల్, ఏపీఎం బ్రహ్మయ్య, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అనిత, సీసీలు, వీవోఏలు, గ్రామైక్య సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

- డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు

సీసీసీ నస్పూర్, మార్చి 21: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డీఎంఅండ్‌హెచ్‌వో సుబ్బారాయుడు పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులపై ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్‌వైజర్లకు రెండు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని సీసీసీ నస్పూర్ బొమ్మరిల్లు కాన్ఫరెన్స్ హాలులో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయపూర్ణిమ, సీహెచ్‌వో లింగారెడ్డి, డీపీహెచ్ఎన్ రత్నమాల, డీఈఎంవో బుక్క వెంకటేశ్వర్లు, సుమన్, చారి, తదితరులు పాల్గొన్నారు.

రేడియాలజిస్ట్‌లతో డీఎంహెచ్‌వో సమీక్ష

మంచిర్యాల ఏసీసీ, మార్చి 21: ప్రభుత్వ, ప్రైవేట్ స్కానింగ్ కేంద్రాలు లింగ నిర్ధారణ చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో జీ సుబ్బారాయుడు హెచ్చరించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ రేడియాలజిస్ట్‌లతో పీసీపీఎన్‌డీటీ యాక్ట్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలో స్కానింగ్ కేంద్రాల్లో లింగనిర్ధారణ చేయబోమని బోర్డు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రేడియాలజిస్ట్‌లు, గైనిక్, సూపర్‌స్పెషాల్టి వైద్యులు స్కానింగ్ కోసం పీసీపీఎన్‌సీడీటీలో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. స్కానింగ్ వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డెమో బుక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు

పంట నష్టంపై సర్వే

తిమ్మాపూర్‌లో పంటను సర్వే చేస్తున్న ఏవో సంగీత

జన్నారం, మార్చి 21 : మండలంలోని తిమ్మాపూర్, తపాలాపూర్, రాంపూర్ చింతగూడ, సింగరాయిపేట గ్రామాల్లో బుధవారం సాయంత్రం కురిసిన వడగండ్ల వానకు నేల పాలైన వరి, మక్క పంటలను స్థానిక ఏవో సంగీత సర్వే చేశారు. 11 ఎకరాల్లో వరి, 76 ఎకరాల్లో మక్క పంటలకు నష్టం జరిగిందని ఆమె తెలిపారు. నివేదికను రూపొందించి ఉన్నతాధికారులకు అందిస్తామని చెప్పారు.

రైతులను తక్షణమే ఆదుకోవాలి

మాట్లాడుతున్న కొండు భానేశ్

తాండూర్, మార్చి 21 : రాష్ట్రంలో భారీ వడగండ్ల వర్షాలతో పంటలు విపరీతంగా దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండు భానేశ్ డిమాండ్ చేశారు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈదురు గాలులు వడగళ్ల వానలతో మొక్కజొన్న, వరి, కూరగాయల పంటలు, పండ్ల తోటలు, చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయని, పలు చోట్ల పశువులు కూడా చనిపోయాయన్నారు. వ్యవసాయ అధికారులు పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. ఉద్యాన పంటలకు ఎకరాకు రూ.20 వేలు, మామిడి తోటలకు ఎకరాకు రూ.30 వేలు వరి పంటకి ఎకరాకు రూ.10 వేలు, మొక్కజొన్నకు ఎకరాకు రూ.15 వేలు పశువులు మరణిస్తే పశువుకి రూ.30 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

27న కూరగాయల సంత వేలం

బెల్లంపల్లి, మార్చి 21 : మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఈ నెల 27న ఉదయం 11 గంటలకు కూరగాయల సంత (తైబజార్) బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ గోపు మల్లారెడ్డి తెలిపారు. వివరాల కోసం కార్యాలయ పని వేళల్లో సంప్రదించాలని సూచించారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

కూలీలతో మాట్లాడుతున్న ఏపీవో సత్య ప్రసాద్

వేమనపల్లి, మార్చి 21 : మండలంలోని గొర్లపల్లిలో ఉపాధి హామీ పనులను గురువారం ఏపీవో సత్య ప్రసాద్, నోడల్ అధికారి సురేశ్ పరిశీలించారు. మస్టర్లను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. దస్నాపూర్‌లో నర్సరీని పరిశీలించి చేపట్టాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఈసీ మధుకర్, క్షేత్ర సహాయకులు రాజలింగు, వెంకగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దే ప్రసవం.. తల్లీ బిడ్డలు క్షేమం

కాసిపేట, మార్చి 21 : కాసిపేట మండలంలోని పెద్దాపూర్ ఆదివాసీ గిరిజన గ్రామంలో గర్భిణికి 108 సిబ్బంది ఇంటి వద్దే ప్రసవం చేశారు. పెద్దాపూర్‌కు చెందిన వెడ్మ స్వప్నకు నొప్పులు రావడంతో స్థానిక ఆశ కార్యకర్త ఫోన్ చేయడంతో 108 అంబులెన్స్ వచ్చింది. అప్పటికే గర్భిణికి నొప్పులు తీవ్రం కావడంతో వైద్యుల సూచన మేరకు ఈఎంటీ అత్మారావు ఇంటి వద్దే ప్రసవం చేశారు. ఆడ శిశువుకు జన్మనివ్వగా, తల్లీబిడ్డలిద్దరూ క్షేమంగా ఉన్నారు. అనంతరం వారిని దవాఖానకు తరలించారు. ఈ మేరకు ఎంఈటీ ఆత్మారావు, పైలట్ రాజేశానికి కుటుంబస భ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఓటరు నమోదుపై మహిళా సంఘాలకు అవగాహన

జన్నారం : అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి

జన్నారం, మార్చి 21 :మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఓటరు నమోదుపై సభ్యులకు అవగాహన కల్పించారు. డీఆర్డీవో కిషన్, స్థానిక తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం వేణుగోపాల్, ఏపీఎం బుచ్చన్న, సీసీలు, బుక్ కీపర్లు, తదితరులు పాల్గొన్నారు.

జన్నారంలో..

జన్నారం : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సెక్టోరల్ అధికారి

జన్నారం, మార్చి 21 :మండలంలో పలు గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను సెక్టోరల్ అధికారి సింగిడి రమేశ్ పరిశీలించారు. విద్యుత్, తాగునీరు, తదితర వసతులను తనిఖీ చేసి, పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు.

దండేపల్లిలో..

దండేపల్లి, మార్చి 21: రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పెద్దపేట, లక్ష్మీకాంతాపూర్, బిక్కనగూడ, గుడిరేవు, అల్లీపూర్, నాగసముద్రం, మాకులపేట, లింగాపూర్ పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సంధ్యారాణి పరిశీలించి వసతులపై పలు సూచనలు చేశారు. తహసీల్దార్ వెంట ఆర్ భూమన్న, బీఎల్వోలున్నారు. హాజరై మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసి ఓటు వినియోగించుకునేలా చూడాలని సూచించారు. బ్యాంక్ లింకేజీలో 100 శాతం అధిగమించడంపై సమాఖ్య

దండేపల్లి : పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్ సంధ్యారాణి

లక్షెట్టిపేటలో పోలీసుల కవాతు..

లక్షెట్టిపేటలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

లక్షెట్టిపేట, మార్చి 21: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో లక్షెట్టిపేట పట్టణంలో సీఆర్‌పీఎఫ్ బలగాలతో కలిసి పోలీసులు, అధికారులు గురువారం గురునానక్ గార్డెన్స్ ఊత్కూర్ చౌరస్తా, పాతబస్టాండ్ మీదుగా ఐబీ వరకు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఏసీపీ రవికుమార్ మాటాడుతూ ఎలాంటి ప్రలోభాలు, భయానికి లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ నరేందర్, ఎస్ఐ చంద్రకుమార్‌తో జన్నారం ఎస్ఐ సర్కార్, రామయ్య, సీఆర్‌పీఎఫ్ కమాండెంట్లు, సీఆర్‌పీఎఫ్ పోలీసులు, లక్షెట్టిపేట దండేపల్లి, జన్నారం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇందన్‌పెల్లి చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు ముమ్మరం..

వాహనాలను తనిఖీ చేస్తున్న ఏసీపీ ఆర్ ప్రకాశ్

జన్నారం, మార్చి 21 : మండలంలోని ఇందన్‌పల్లిలో ఏర్పాటు చేసిన అంతర్‌జిల్లా చెక్ పోస్ట్ వద్ద వాహనాలను మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాశ్ తనిఖీ చేశారు. అక్కడ విధుల్లో పోలీసుల పని తీరును పరిశీలించారు. అనంతరం సమస్యాత్మకమైన రేండ్లగూడలోని పోలింగ్ స్టేషన్ తనిఖీ చేశారు. పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ-2 మృత్యుంజయ సర్కార్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, CHEERLA TIRUPATI, R/o. 23-225/1-117, Road No. 2, Surya Nagar, Chunnambatti Wada, Mancherial, TS. Changed My Name as CHEERLA THIRUPATHI REDDY, S/o. Malla Reddy. NT-328435

★I, CHEERLA JYOTHI, R/o. 23-225/1-117, Road No. 2, Surya Nagar, Chunnambatti Wada, Mancherial, TS. Changed My Name as CHEERLA LALITHA, W/o. Thirupathi Reddy. NT-328435

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

సింగరేణి

గని ప్రమాదంపై విచారణ చేపట్టాలి

- సీఐటీయూ అధ్యక్షుడు రాజిరెడ్డి

శ్రీరాంపూర్, మార్చి 21 : శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఆర్పీ-1గనిలో జరిగిన ప్రమాదంపై యాజమాన్యం విచారణ జరిపించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు టీ రాజారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఆర్పీ 1గనిని సందర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. హ్యామర్‌మన్(రూప్ ప్లేసర్) కార్మికుడు పనిచేస్తున్న క్రమంలో ప్రమాదం జరిగి తన కాళ్లు పుల్లీలో ఇరుక్కుని విరిగిపోయాయని పేర్కొన్నారు. పుల్లీపై ఉండాల్సిన సేఫ్టీ కవర్ లేకపోవడంతో ప్రమాదం జరిగిందన్నారు. కనీసం గనిలో ఫస్ట్ ఎయిడ్ కిట్‌ల కూడా అందుబాటులో ఉంచడం లేదన్నారు. కార్మికుడు కాలు కోల్పోతే ఒక సిమెంట్ సంచిలో అది కూడా కనీసం కాటన్ కూడా పెట్టకుండా తీసుకెళ్లారని ఆరోపించారు. ఫస్ట్ ఎయిడెడ్ స్టేషన్లు పేరుకు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. ప్రమాదంపై డీజీఎంఎస్ అధికారులు పూర్తిగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ ఏరియా అధ్యక్షుడు గొల్ల బాలాజీ, కార్యదర్శి శ్రీనివాస్, చంద్రశేఖర్, సుధాకర్, సదానందం, సాయి, మహేశ్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఇంజినీర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఐఎన్టీయూసీ నాయకులు

సీసీసీ నస్పూర్, మార్చి 21: శ్రీరాంపూర్ ఏరియాలోని సీహెచ్ పీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఐఎన్టీయూసీ నాయకులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా కార్యదర్శి అన్‌రెడ్డి సమ్మిరెడ్డి, పిట్ కార్యదర్శి లతీఫ్, నాయకులు వెంకన్న, లక్ష్మణ్, కోల నర్సయ్య, రమేశ్, ఫారూక్, రాజ్‌కుమార్, సదానందం, తిరుపతిరెడ్డి, తుంగ రమేశ్, తదితరులు పాల్గొన్నారు

కార్మికుడి కుటుంబానికి పరిహారం అందజేత

కుటుంబ సభ్యులకు చెక్కును అందిస్తున్న మేనేజర్, నాయకులు

కాసిపేట, మార్చి 21 : మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 ఇంక్లైన్ గనికి చెందిన సీనియర్ మైనింగ్ సర్దార్ మచ్చ రమేశ్ గత జనవరిలో గని ప్రమాదంలో గాయపడి మృతి చెందాడు. అతని కుటుంబానికి రావాల్సిన ఎక్స్‌గ్రేషియా, స్పెషల్ ఎక్స్‌గ్రేషియా బెనిఫిట్స్ రూ.15,90,000 చెక్కును గని మేనేజర్ లక్ష్మీనారాయణ, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్ చేతుల మీదుగా అందించారు. కార్మికుడి కుటుంబానికి ఉద్యోగం, పరిహారం ఇవ్వాలని ధర్నా చేయడంతో యాజమాన్యం అంగీకరించినట్లు ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్ వివరించారు. ఈ కార్యక్రమంలో గని వెల్ఫేర్ ఆఫీసర్ భార్గవ్, సర్వే ఆఫీసర్ ప్రకాశ్, పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐటీఐ వెల్డర్ నియామకానికి నోటిఫికేషన్ ఇవ్వాలి

శ్రీరాంపూర్, మార్చి 21 : సింగరేణిలో ఖాళీగా ఉన్న ఐటీఐ వెల్డర్ ట్రేడ్స్‌మెన్ నియామకానికి యాజమాన్యం వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని కోరుతూ గురువారం శ్రీరాంపూర్ జీఎం సంజీ వరెడ్డికి ఐటీఐ వెల్డర్ అభ్యర్థులు వినతి పత్రం అందించారు. వెల్డర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని వెల్డర్ సీపెల్లి రాజు కోరారు.

బదిలీపై వెళ్తున్న ఓసీపీ మేనేజర్‌కు సన్మానం

శ్రీరాంపూర్, మార్చి 21: శ్రీరాంపూర్ ఓసీపీ మేనేజర్‌గా పని చేస్తూ బదిలీపై మందమర్రికి వెళ్తున్న సుధీర్ జక్కులవార్‌ను గురువారం గనిపై పీవో శ్రీనివాస్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈఈ చంద్రశేఖర్, పిట్ కార్యదర్శి మోతె లచ్చన్న, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస్, సీనియర్ పీవో శంకర్ పాల్గొన్నారు.

మూడోసారీ బిడ్డే పుట్టిందని..

కన్నెపల్లి, మార్చి 21 : మగబిడ్డ కావాలని ఎదురు చూసి, మూడోసారీ కూతురు పుట్టడంతో గ్రామ శివారులో పడేసింది ఓ తల్లి. ఈ ఘటన మంచిర్యాల జిల్లా భీమిని మండలం కేస్లాపూర్‌లో జరిగింది. కేస్లాపూర్‌కు చెందిన గంగక్కకు ఇద్దరు కూతుళ్లుండగా, పెద్ద కూతురుకు వివాహమైంది. రెండో కూతురు కూడా పెళ్లీడుకొచ్చింది. మగ శిశువు కోసం ఎదురుచూసి మరోసారి గర్భం దాల్చింది. బుధవారం రాత్రి మూడోకాన్పులోనూ ఆడ శిశువు జన్మించడంతో తీవ్ర ఆవేదనకు గురైంది. పెళ్లయిన కూతురుండగా, మళ్లీ గర్భం దాల్చడం అవమానకరంగా భావించి.. అప్పుడే పుట్టిన శిశువును గ్రామ శివారులోని చేలల్లో పడేసి ఉంటుందని గ్రామస్తులంతా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గురువారం కుక్కలు శిశువు మృతదేహాన్ని గ్రామం దగ్గరికి లాక్కొని రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ విజయ్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. గంగక్కను విచారణ నిమిత్తంపోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.

ఆర్థిక సాయం

మందమర్రి రూరల్,మార్చి 21: మండలంలో ఆదిల్ పేట్‌కు చెందిన లింగంపల్లి లింగయ్య(56) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం దశదిన కర్మ సందర్భంగా లింగయ్య భార్యా పిల్లలకు రూ.10 వేల నగదు, 50 కిలోల బియ్యం, 5 కిలోల నూనెను ఫ్రెండ్స్ సేవాదళం సభ్యులు అందజేశారు. పేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు.

చోరీకి విఫల యత్నం

మందమర్రి, మార్చి 21: మందమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీభవాని కాలనీలో ఒంటరిగా ఉంటున్న వ్యక్తి ఇంట్లో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు చోరీకి విఫలయత్నం చేశారు. పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం..మేకల లక్ష్మణ్ ఇంట్లో బుధవారం తెల్లవారు జామున ముగ్గురు గుర్తు తెలియని దొంగలు ఇంటి తలపులు బద్దలు కొట్టి దొంగతనానికి ప్రయత్నించారు. శబ్దాలు విని పసి గట్టిన లక్ష్మణ్ ఇరుగు పొరుగు వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించగా వారు గట్టిగా శబ్దాలు చేయడంతో దుండగులు పారిపోయారు. లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని ఎస్ఐ రాజశేఖర్ సందర్శించి పరిశీలించారు. వేలు ముద్రల నిప